క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక


మాజీ డిప్యూటీ సీఎంతో కాంగ్రెస్ నాయకులు

జోగిపేట(అందోల్): మండల పరిధిలోని ఎర్రారం బీఆర్‌ఎస్ గ్రామ పంచాయతీ వార్డుసభ్యుడు శంకర్ బుధవారం మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా శంకర్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో యువ నాయకులు అరుణ్‌కుమార్, దిల్‌కుమార్, అనిల్, అప్పారావు, టిల్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, బీరప్ప, చాంద్‌పాష మండల నాయకులు రవి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి


చెత్తను పరిశీలిస్తున్న కార్పొరేటర్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఆయ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని సాయినగర్, సాయిజ్యోతినగర్ కాలనీవాసులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి, విద్యుత్ దీపాల సమస్యలు ఉన్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన కార్పొరేటర్ అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, నాయకులు బూరుగడ్డ నగేష్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు అవార్డులు


అవార్డులు అందజేస్తున్న అధికారులు

నారాయణఖేడ్: విద్యుత్ బకాయిలను వంద శాతం వసూలు చేసిన ఉద్యోగులకు అవార్డులు ఇస్తున్నట్లు జోగిపేట డీఈ శ్రీనివాస్, ఏడీఈ నాగేంద్రబాబు తెలిపారు. నారాయణఖేడ్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈలు రవికుమార్, దుర్గేష్, శోభారాణి, అశోక్‌రెడ్డి, నారాయణ, నాగరాజ్, సురేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ సాయిలు పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు మోహన్‌రావు, నిరంజన్, బాషా, శోభన్‌బాబు, వీర్‌గౌండ, రవీందర్, అంజయ్య, మజీద్, రవీందర్ రాథోడ్, మహిపాల్, రహీం, విష్ణు తదితరులకు అవార్డులు దక్కాయి.

న్యాయవాదుల రక్షణచట్టాన్ని అమలు చేయాలి


నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సంగారెడ్డి టౌన్: రాజేంద్రనగర్ చెందిన న్యాయవాది రవికాంత్‌రెడ్డిపై దాడికి నిరసనగా సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోర్ట్ నుంచి గాంధీవిగ్రహం వరకు బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద రక్షణచట్టాన్ని కాపాడుకునేందుకు న్యాయవాదులు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. న్యాయవాదులకు రక్షణ కల్పించేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కార్యదర్శి బాలరాజు, కోశాధికారి రాంరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేత

వట్‌పల్లి(అందోల్): మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి వచ్చిన వారి పత్రాలను పరిశీలించి బస్‌పాసులను అందజేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, ఆర్టీసీ మార్కెటింగ్ ఇన్‌చార్జి పాండు, సీసీ జనార్దన్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. మండంలోని ఆయా గ్రామాల్లో బస్‌పాసులు తీసుకోని దివ్యాంగులు వట్‌పల్లి ఐకేపీ కార్యాలయానికి రావాలన్నారు. పూర్తి వివరాలకు 9441071134, 7382830797 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

గొల్లకురుమల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


పటాన్‌చెరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: గొల్లకురుమల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. త్వరలో చేపట్టనున్న రెండో విడత గొర్రెల పంపిణీపై బుధవారం పటాన్‌చెరు మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి గొర్రెల పెంపకం దార్ల సహకార సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గపరిధిలో 1509 మంది సభ్యులు సహకార సంఘంలో సభ్యత్వ నమోదు చేసుకున్నారన్నారు. వీరిలో ఇప్పటివరకు 500 మంది మాత్రమే సబ్సిడీ మొత్తాన్ని చెల్లించారని తెలిపారు. ఈనెల 28 లోపు 100శాతం చెల్లింపులు జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గుమ్మడిదల, జిన్నారం మండలాల పరిధిలో గొర్రెలను మేపే సమయంలో అటవీశాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

రంజాన్ కానుకల పంపిణీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతినగర్ డివిజన్‌లో బుధవారం రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర శాసన మండలి మాజీ పోట్రీమ్ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రంజాన్ కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అదర్శ్‌రెడ్డి, నర్సింగ్, పరమేష్‌యాదవ్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు. అనంతరం బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో బుధవారం రాత్రి నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, రాష్ట్ర శాసన మండలి మాజీ ప్రోటీమ్ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు ఎల్లయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్ పాల్గొన్నారు.

నాసిరకంగా సీసీ రోడ్డు పనులు

పనులను అడ్డుకున్న గ్రామస్తులు


సీసీ రోడ్డుకు ఏర్పడిన పగుళ్లు

జహీరాబాద్ టౌన్: సీసీ రోడ్డు పనులను నాసిరకంగా చేపడుతున్నారని గ్రామస్తులు అభ్యంతరం చెప్పడంతో సీసీ రోడ్డు పనులు అర్ధంతరంగా నిలిచాయి. జహీరాబాద్–బీదర్ రహదారి నుంచి మండలంలోని దిడ్గి గ్రామం వరకు బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని అధ్వాన్నంగా తయారైంది. దీంతో ఉపాధి హామీ పథకంలో భాగంగా సీసీ రోడ్డు మరమ్మతు పనులకు రూ.56 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో జహీరాబాద్–బీదర్ రహదారి నుంచి దిడ్గి గ్రామం వరకు కిలోమీటర్ దూరం సీసీ రోడ్డు పనులను సదరు కాంట్రాక్టర్ ప్రారంభించారు. సగం దూరం వరకు సీసీ వేసిన తరువాత గ్రామస్తులు అభ్యంతరం చెప్పారు. నాసిరకంగా పనులు చేపడుతున్నారని, సిమెంట్, కాంక్రిట్, ఇసుక తగిన మోతాదులో వేయడంలేదని, దీంతో పగుళ్ల ఏర్పడుతున్నాయని పనులను అడ్డుకున్నారు. అధికారులు రోడ్డును పరిశీలించిన తరువాతే పనులు ప్రారంభించాలని గ్రామస్తులు డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ సీసీ రోడ్డు పనులను నిలిపివేశారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

జోగిపేట(అందోల్): నిరుపేదలకు వరం.. సీఎంఆర్‌ఎఫ్ అని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో అందోలు గ్రామానికి చెందిన సత్యమ్మకు రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పెండా గోపాల్, రొయ్యల శేఖర్, వెంకటేశం, ఖాజపాషా పాల్గొన్నారు.

ముస్లిం మహిళలకు చీరల పంపిణీ


సదాశివపేట : చీరలు పంపిణీ చేస్తున్న గోపాల్, జావిద్

సదాశివపేట(సంగారెడ్డి): రంజాన్ పండగను పురస్కరించుకుని మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం పట్టణ అధ్యక్షులు ఎండి.జావిద్ ఆధ్వర్యంలో గొల్లకేరీలో బుధవారం ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతాగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ముస్లింల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్కపల్లి ప్రకాష్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు అంతయ్య, బీఆర్‌ఎస్ నాయకులు కోట వెంకటేశం, చింత అనంద్, చింత అదర్శ్, చింత రాము, దాస తుకారాం, బీసీ నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

హత్నూర(సంగారెడ్డి): రంజాన్ పండుగను పురస్కరించుకుని బుధవారం సునితమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హత్నూరలో 30 మంది పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సునీతమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శివశంకర్‌రావు, పెంటేష్, నల్లోల్ల నగేష్, సాబీర్, దశరథ్, సుందరయ్య పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


జిన్నారం: రంజాన్ కిట్లను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి

జిన్నారం(పటాన్‌చెరు): మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని పేద ముస్లింలకు ప్రభుత్వం తరపున అందిస్తున్న రంజాన్ కిట్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రోజారాణి మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్లు చంద్రారెడ్డి, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన


సంగారెడ్డి మున్సిపాలిటీ: సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: గుండెపోటు వచ్చినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, తదితర అంశాలను వివరిస్తూ సంగారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ సిబ్బంది, అధికారులు, శానిటేషన్ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, సీపీఆర్ ట్రైనర్, ఆర్‌ఐ సూర్యప్రకాష్, కౌన్సిలర్ నాగరాజు, నాయకులు రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం: జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఆవరణలో స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ ఆధ్వర్యంలో వైద్యులు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. గుండెపోటు వచ్చిన వారికి అత్యవసర సమయంలో సీపీఆర్ ఏవిధంగా చేయాలి తదితర అంశాలపై వైద్యులు వివరించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఉపకమిషనర్ బాలయ్య, నాయకులు నగేష్, కుమార్‌గౌడ్, మోహన్‌రెడ్డి, యాదయ్య, నర్సింగ్ పాల్గొన్నారు.

లేగదూడకు జన్మదిన వేడుకలు

పటాన్‌చెరు టౌన్: గోసంరక్షణతో ప్రపంచశాంతి కలుగుతుందని భ్రమరాంబిక మల్లికార్జునస్వామి గోశాల అధ్యక్షుడు దమోదర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గోశాలలో లేగదూడకు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ డిగ్రీ కళాశాలలో ఫుడ్‌ఫెస్టివల్


తయారు చేసిన వంటకాలతో విద్యార్థినులు

నారాయణఖేడ్: రాయణఖేడ్ శివారులోని మోడల్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫుడ్‌ఫెస్టివల్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు తయారుచేసిన వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లోనూ వంట ప్రావీణ్యతను పెంపొందింపచేయడంతో పాటు వంటలలో పోషక విలువలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు పోశెట్టి, జ్యోతిబాపూలే గురుకులం అధ్యాపకులు, సిబ్బంది, లియోక్లబ్, లయన్స్‌క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

గొర్రెల మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడిగా నగేష్

హత్నూర(సంగారెడ్డి): మండలంలోని కాసాల గ్రామానికి చెందిన మల్లికార్జునస్వామి గొర్రెల మేకల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడిగా గొల్ల నగేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నారాయణ, కోశాధికారిగా అచ్చని పాపయ్య, డైరెక్టర్‌గా పాతూరి నాగేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మల్లికార్జున్, కంకర్ సుగుణమ్మ, బక్క లక్ష్మి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆర్థికసాయం అందజేత**

జిన్నారం(పటాన్‌చెరు): బీహార్ రాష్ట్రానికి చెందిన సునీల్ బొంతపల్లి పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమలో విధులు నిర్వహిస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడు. కొంతకాలంగా సునీల్ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నిరుపేద కుటుంబానికి చెందిన సునీల్ అంత్యక్రియలకు రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

◆ **22న ఉచిత వైద్య శిబిరం**

నారాయణఖేడ్: బసవ జయంతిని పురస్కరించుకుని ఈనెల 22న ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నారాయణఖేడ్ బైపాస్ రోడ్డులోని బసవమంటపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వీరశైవ లింగాయత్ యువసేన బాధ్యులు తెలిపారు. నారాయణఖేడ్ బ్లడ్‌డోనర్స్ గ్రూపు సౌజన్యంతో మెగా రక్తదాన, స్థానిక జేజీకే ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించనున్న ఈ ఉచిత వైద్యశిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

◆ **నేడు చెక్కుల పంపిణీ**

మునిపల్లి (అందోల్): ఈ నెల 20న మునిపల్లి గ్రామ సమీపంలోని ఓ ఫంక్షన్ హాలులో లింగంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ షాదిముబారక్ చెక్కులతో పాటు రంజాన్ దుస్తులను అందజేస్తారని తహసీల్దార్ శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

◆ **ఉపాధిహామీ పనుల పరిశీలన**

రాయికోడ్(అందోల్): మండలంలోని సంగాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఏపీడీ రాజు బుధవారం పరిశీలించారు. పనులకు హాజరైన కూలీల వివరాలను తెలుసుకున్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూలీలకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ విష్ణు, ఫీల్డ్‌అసిస్టెంట్ మైనోద్దీన్ పాల్గొన్నారు.

◆ **నేడు వీరభద్రస్వామి ఆలయంలో పూజలు**

సంగారెడ్డి టౌన్ : అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఉదయం సామూహిక అభిషేకాలు, సాయంత్రం 7 గంటలకు స్వామివార్ల పల్లకీసేవా, అఖండ హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

◆ **ఎల్లమ్మ జాతర ప్రారంభం**

నారాయణఖేడ్: మండల పరిధిలోని ర్యాకల్ ఎల్లమ్మ ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు బోనాల ఊరేగింపు నిర్వహించారు. జాతరను పురస్కరించుకొని ఈనెల 20న బండ్ల ప్రదక్షిణ ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

◆ **సంజీవన్‌రావుపేట్‌లో ఇఫ్తార్‌విందు**

నారాయణఖేడ్: మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట్‌లో రంజాన్ ఉపవాసదీక్షల్లో భాగంగా ముస్లింలు ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మాణిక్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, కిషన్,అశోక్, శంకర్, పండరిరెడ్డి పాల్గొన్నారు.

◆ **ఇఫ్తార్‌విందులో డీసీఎంఎస్ చైర్మన్..**

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని ముంగి చౌరస్తాలోని ఎస్‌ఎల్‌ఆర్ పంక్షన్ హల్‌లో బుధవారం ఇఫ్తార్‌విందును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదల్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు రవీందర్, గాసోద్దీన్, నర్సింహారెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మైపాల్, అమీర్, మల్‌రెడ్డి, పడకంటి వెంకట్, రత్నం, ఇసాంపటేల్, మక్సూద్‌మియా, రాజుపాటిల్, తహసీల్దార్ అంటోని, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **ఖేడ్‌లో నేడు ఇఫ్తార్‌విందు**

నారాయణఖేడ్: పట్టణంలోని రహమాన్ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 20న గురువారం సాయంత్రం 6.40గంటలకు ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేయనున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈ ఇఫ్తార్‌విందుకు ముస్లిం సోదరులు అధికసంఖ్యలో హాజరు కావాలని సూచించారు.

అన్నాసాగర్–చింతకుంట కాలువలో మట్టి తొలగింపు

- ‘సాక్షి’ కథనంతో దిగివచ్చిన ఇరిగేషన్ అధికారులు
- రెండు, మూడు రోజుల్లో చెరువులోకి నీరు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

సాక్షి ఎఫెక్ట్..


కాలువలోని మట్టిని, పిచ్చిమొక్కలను తొలగిస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): ‘దామర చెరువు వెలవెల’అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో మంగళవారం ప్రచురితం కావడంతో ఇరిగేషన్ అధికారులు స్పందించి బుధవారం ఉదయం నుంచే కాలువ పూడికతీత పనులను ప్రారంభించారు. అన్నాసాగర్ చెరువు నుంచి చింతకుంట చెరువులోకి వచ్చే రెండు కిలోమీటర్ల కాలువలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, మట్టిని తొలగించే పనులను చేపడుతున్నారు. కొన్నేండ్లుగా ఈ కాలువ పూడ్చుకుపోవడంతో చింతకుంట దామరచెరువులోకి చుక్కనీరు కూడా చేరకపోవడంతో చెరువు దిగువన ఉన్న ఆయకట్టు రైతులు ఇటీవల ఎండిన వరి మొక్కలతో రోడ్డెక్కిన విషయం తెలిసిందే. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు జిల్లా అధికారుల దృష్టికి వెళ్లడంతో వారు వెంటనే కాలువలోని పిచ్చిమొక్కలను తొలగించే పనులను చేపట్టేందుకు స్థానిక ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్‌శాఖ వర్క్‌ఇన్‌స్పెక్టర్ నాగరాజు దగ్గరుండి కాలువ పనులను చేపడుతున్నారు.

ఇరిగేషన్‌శాఖ ఏఈ వివరణ

అన్నాసాగర్–చింతకుంట చెరువు వరకు కాలువల్లో పిచ్చిమొక్కలు, మట్టితో పేరుకుపోయాయి. దీంతో రెండు కిలోమీటర్ల పొడవునా హిటాచ్ ద్వారా పిచ్చిమొక్కలను తొలగిస్తున్నాం. మట్టిని తొలగించడం ద్వారా కిచ్చన్నపల్లికి చెందిన 45 ఎకరాలు, దానంపల్లికి చెందిన 60 ఎకరాలు, చింతకుంటలోని దామర చెరువు దిగువన ఉన్న 110 ఎకరాల వరకు నీరు ఉపయోగపడుతుందన్నారు. రెండు సంవత్సరాల క్రితమే అన్నాసాగర్ నుంచి చింతకుంట చెరువులోకి నీరు వచ్చేవిధంగా కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు ఇరిగేషన్‌శాఖ ఏఈ మజార్ మహమూద్ ‘సాక్షి’కి వివరణ ఇచ్చారు.

వేగవంతంగా పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ డాక్టర్ శరత్


మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

జోగిపేట(అందోల్): జోగిపేట, అందోలులో ఇటీవల పంపిణీ చేసిన డబుల్‌బెడ్ రూం ఇళ్లలో నీటి సమస్యను పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్‌హెల్త్ ఈఈలు, (డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల) హౌసింగ్ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలం డబుల్‌బెడ్ రూం ఇళ్లను మంత్రి హరీష్‌రావు ప్రారంభించిన సమయంలో లబ్ధిదారులు మంచినీటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, హౌసింగ్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారి అంబాదాస్, తహసీల్దార్ వెంకటేశం పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై రాజీలేని పోరాటం

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్



మాట్లాడుతున్న మల్లికార్జున్

కొండాపూర్(సంగారెడ్డి): కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ అన్నారు. బుధవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్‌భవన్‌లో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికహక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటుందని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న 44 కార్మికచట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా తెచ్చి కార్మికవర్గాన్ని మోసం చేసిందన్నారు. రాబోయే కాలంలో కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్, సాయిలు నాయకులు రాజయ్య, యాదగిరి, ప్రవీణ్, మంగా, విద్యాసాగర్, నాగేశ్వరరావు, సురేష్, చిరంజీవి, బాబురావు, అనంత్‌రావు, నర్సింలు, జార్జ్, పెంటయ్య, నగేష్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలి


మాక్‌డ్రిల్ చేసి చూపిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పటాన్‌చెరు టౌన్: అగ్నిప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జన్యానాయక్ అన్నారు. మండల పరిధిలోని ముత్తంగి, ఇస్నాపూర్‌లోని రెండు ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థులకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగితే మంటలను ఏవిధంగా అదుపుచేయాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి


కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: ఝరాసంగం మండలంలోని జొన్నేగావ్‌కు చెందిన జొన్నేగావ్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు సంగారెడ్డి, గోపాల్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయకృష్ణ, నాయకులు వీరన్నపాటిల్, నగేష్, మిథున్‌రాజ్, అంజన్న, నరేష్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ..

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ మండల పరిధిలోని దిడ్గి, శేఖాపూర్ తదితర గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాణిక్‌రావు క్యాంప్ కార్యాలయంలో బుధవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వైద్యరంగానికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌విందుకు ఎమ్మెల్యే హాజరు..


జహీరాబాద్: ఇఫ్తార్‌విందులో ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్: పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం రాత్రి ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందుకు ఎమ్మెల్యే మాణిక్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ సభ్యుడు ఎండి తన్వీర్, డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్ ఫరీద్, ఎంఆర్‌ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షుడు రాములు, బీఆర్‌ఎస్ నాయకులు మంకాల్ సుభాష్, మొహియొద్దీన్, శ్రీకాంత్‌రెడ్డి, గుండప్ప, డాక్టర్ చంద్రశేఖర్, అల్లాడి నర్సింహులు, విజయ్‌కుమార్, తంజీం, ముత్యాల చందు, వైజ్యనాథ్ పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి


హత్నూర: మాట్లాడుతున్న యాదవరెడ్డి

ఝరాసంగం(జహీరాబాద్): సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఆవరణలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సంఘం గ్రేడింగ్ సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వ్యక్తిగత ఖాతాల్లోకి చెల్లించాలన్నారు. ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఐకేపీ వీఓఏల ఉద్యోగులు పాల్గొన్నారు.

హత్నూర(సంగారెడ్డి): మండల కేంద్రమైన హత్నూరలో తమ సమస్యలు పరిష్కరించాలని బుధవారం వీఓఏలు నిరసన కార్యక్రమాలను కొనసాగించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా నాయకులు యాదవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే వీవో ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏలు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.